చంద్రబాబుది కుటిల రాజకీయం

- కూటమి నాయకులకు దేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలి
- వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ పూజలు


గార: కూర్మనాథాలయంలో పూజలు చేసిన వైఎస్సార్ సీపీ నాయకులు

ఎచ్చెర్ల క్యాంపస్: తిరుపతి లడ్డూతో కుటిల రాజకీయం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎచ్చెర్లలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నియోజకవర్గ స్థాయిలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. పాతజాతీయ రహదారి నుంచి ఆలయానికి కాలినడకన ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఆలయంలో 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మామకు వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన చంద్రబాబువి నీచరాజకీయాలని దుయ్యబట్టారు. మాజీ ముఖ్యమంత్రి హోదాలో తిరుపతి దర్శనానికి వెళ్లే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అడ్డుకోవడం నియంతృత్వ పాలనకు నిదర్శనమన్నారు. పార్టీ నాయకులు పిన్నింటి సాయికుమార్, రొక్కం బాలకృష్ణ, మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీలు కాయల రమణ, మీసాల సీతన్నాయుడు, నాయకులు సనపల నారాయణరావు, జరుగుళ్ల శంకరరావు, ఎన్ని ధనుంజయ, పంచిరెడ్డి రాంబాబు, మూగి శ్రీరాములు, ముద్దాడ శంకర్ పాల్గొన్నారు.

చంద్రబాబుకి సద్బుద్ధిని ప్రసాదించాలి

గార: పవిత్రమైన తిరుమలలో లడ్డూలో కల్తీ జరిగిందనిచెప్పి హిందువుల మనోభావాల దెబ్బతీసేలా ప్రయత్నించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు సద్బుద్ధిని ప్రసాదించాలని కూర్మనాథున్ని వేడుకున్నామని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. శనివారం వైఎస్సార్ సీపీ పిలుపు మేరకు గార మండలంలోని అన్ని పంచాయతీల నుంచి పార్టీ నాయకులు హాజరై ప్రముఖ విష్ణుక్షేత్రం శ్రీకూర్మనాథాలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పీస గోపి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, బరాటం నాగేశ్వరరావు, మూకాళ్ల తాతబాబు, అంధవరపు బాలకృష్ణమూర్తి, యాళ్ల నారాయణమూర్తి, కొయ్యాన నాగభూషణం, పీస శ్రీహరిరావు, తమ్మిన అప్పలరాజు, గుంటు నాగమణి, తెనుకోటి అప్పారావు, చింతల గడ్డెయ్య, పెదలాపు శ్రీరాములు, గంగు రామారావు, అంబటి లింగమూర్తి, గొలివి కొండలరావు, రుప్ప శ్రీనివాసరావు, బరాటం నాగరాజు, పల్ల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: ఒప్పంగి గ్రామంలోని శ్రీరాముని ఆలయంలో పీఏసీఎస్ అధ్యక్షుడు గొండు కృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు బుద్ధి మారాలని కోరుకున్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): లడ్డూ ప్రసాదంపై రాజకీయం చేయడం తగదని వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ట దామోదరరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలో దూదివారివీధిలో వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్య న్యాయవాదులు అనంతరాజ్, చిన్న అప్పన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీయడం సరికాదని శ్రీశయన కార్పొరేషన్ మాజీ చైర్మన్ డి.పి.దేవ్ అన్నారు. కలెక్టర్ బంగ్లా సమీపంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి భక్తులకు లడ్డూ ప్రసాదం పంచిపెట్టారు. కార్యక్రమంలో మెండ లాల్‌బహదూర్ శాస్త్రి, కర్నేని హరిబాబు, ఎల్.నందికేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని వేంకటేశ్వరాలయంలో కొబ్బరికాయ కొడుతున్న గొర్లె కిరణ్‌కుమార్


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పార్టీ లీగల్‌సెల్ ఆధ్వర్యంలో పూజలు చేస్తున్న పిట్ట దామోదరరావు


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): శ్రీశయన కార్పొరేషన్ మాజీ చైర్మన్ డి.పి.దేవ్ ఆధ్వర్యంలో పూజలు


శ్రీకాకుళం రూరల్: రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న నాయకులు

క్లుప్తంగా

మృతుల కుటుంబాలకు ధర్మాన పరామర్శ


పరామర్శిస్తున్న ధర్మాన ప్రసాదరావు

గార: మండల కేంద్రం గారలో జెడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు మార్పు ధర్మారావు వదిన మార్పు సూరమ్మ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాటక అకాడమీ మాజీ చైర్మన్ ముంజేటి కృష్ణమూర్తి తల్లి రాజమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు శనివారం పరామర్శించారు. ఆయన వెంట డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ఎంపీపీ గొండు రఘురామ్, మార్పు పృథ్వీరాజ్, అరవల రామకృష్ణ, చింతల గడ్డెయ్య, కోట రామారావు, పుల్లటి శశిభూషణరావు, గుజ్జల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

జి.సిగడాం: మండల కేంద్రంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం ఎచ్చెర్ల ఐసీడీఎస్ సీడీపీఓ డోల పాపినాయుడు తనిఖీ చేశారు. 1, 2, 3 కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ, చిన్నారులకు అందించే మెనూను పరిశీలించారు. సూపర్‌వైజర్ తమ్మినేని లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు మహదాస్యం రాధిక, సువ్వాడ రమాదేవి, సిల్లా భారతి, సిబ్బంది పాల్గొన్నారు.

శుభరాట..


శుభరాటలో పాల్గొన్న కమిటీ సభ్యులు, గ్రామస్తులు

జి.సిగడాం: మండలంలోని ఎస్.పి.ఆర్.పురంలో అక్టోబర్ 3వ తేదీ నుంచి దేవీ దుర్గాదేవి నవరాత్రులు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం శుభరాట వేశారు. సర్పంచ్ కంది రమాదేవి, కమిటీ సభ్యులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి

శ్రీకాకుళం రూరల్: జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శనివారం రాగోలు అర్బన్ లేఅవుట్ వాకలవలసలోని జగనన్న కాలనీలో స్థానికులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,అధికారులు పాల్గొన్నారు.

బ్రిడ్జి పనులను పునఃప్రారంభిస్తాం


అప్రోచ్ రోడ్డు నిర్మించే ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి

గార : వంశధార నదిపై నిలిచిపోయిన గార–వనిత మండలం బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరలోనే పునఃప్రారంభమవుతాయని శ్రీకాకుళం, నరసన్నపేట ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి తెలిపారు. శనివారం బ్రిడ్జి నుంచి అప్రోచ్ రోడ్డు పడే ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. గతంలో కళింగపట్నం–పాలకొండ రోడ్డులో బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కలిసేలా ప్లాను రూపొందించారు. కొత్త ప్లాను ప్రకారం పోలీస్‌స్టేషన్ వద్ద గార– చింతాడ రోడ్డులో కలవనుంది. కార్యక్రమంలో రహదారులు, భవనాల శాఖ ఎస్ఈ జె.సుధాకర్, డీఈ పి.సత్యనారాయణ, తిరుపతిరావుపాల్గొన్నారు.

ఆరోగ్య సమాజమే అందరి లక్ష్యం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఆరోగ్య సమాజం కోసం అందరం పాటు పడదామని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్‌కుమార్ అన్నారు. శ్రీకాకుళం రైతుబజారు జంక్షన్ వద్ద లయన్స్ క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సుధీర్, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ కరణం శోభారాణి, శ్రీకాకుళం హర్షవల్లి వ్యవస్థాపక అధ్యక్షుడు హారికా ప్రసాద్, అధ్యక్షుడు వావిలపల్లి జగన్నాథనాయుడు, కల్నల్ చంద్రశేఖర్, డాక్టర్ చింతాడ కృష్ణమోహన్, డాక్టర్లు సత్యస్వరూప్, మురళీకృష్ణ, అనిరుధ్, భాగ్యరాజ్, సీపాన రాజేష్, లావణ్య, డాక్టర్ మెండ ప్రవీణ్ పాల్గొన్నారు.

కాలుష్య రహిత పరిశ్రమల నిర్వహణపై దృష్టి

ఎచ్చెర్ల క్యాంపస్: కాలుష్య రహిత పరిశ్రమల నిర్వహణపై దృష్టిపెట్టాలని కాలుష్య నియంత్రణ బోర్డు పర్యావరణ ఇంజినీర్ కరుణశ్రీ అన్నారు. అరిణాంఅక్కివలసలోని నాగార్జునా అగ్రికెంలో స్వచ్ఛతా హీ సేవా వారోత్సవాల్లో భాగంగా శనివారం ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పరిశ్రమ ఉద్యోగులకు కాలుష్య నియంత్రణ, వ్యర్థాల సమస్యకు పరిష్కార మార్గాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిశ్రమల నుంచి విడుదలయ్యే వ్యర్థాలను శుద్ధి చేసే బాధ్యతను పరిశ్రమలు తీసుకోవాలన్నారు. ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. జీరో పొల్యూషన్ విధానంలో పరిశ్రమలు పనిచేయాలన్నారు. భవిష్యత్ తరాలకు కలుషితం లేని పర్యావరణం అందించాలన్నారు. పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ శేషగిరిరావు, సచ్చంద సేవకుడు మంత్రి వెంకటస్వామి పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత వివేకానంద


వివేకానందుడి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

శ్రీకాకుళం రూరల్: స్వామి వివేకానంద భారతికే కాకుండా యావత్ ప్రపంచానికే స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండుశంకర్ అన్నారు. మునసబుపేటలోని గురజాడ విద్యాలయంలో యువజన సర్వీసులు శాఖ సెట్‌శ్రీ ఆధ్వర్యంలో శనివారం యువజనోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనవరి 12న వివేకానందుడి జయంతోత్సవాలను పురస్కరించుకుని జాతీయ యువజనోత్సవాలను నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్, సెట్‌శ్రీ సీఈఓ ప్రసాదరావు, జిల్లా పర్యాటక శాఖాధికారి నారాయణరావు పాల్గొన్నారు.

బాబూరావు మృతికి సంతాపం


ఎచ్చెర్ల: బాబూరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల: లావేరు మండలం కొత్తకోట గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు రొక్కం బాలకృష్ణ సోదరుడు బాబూరావు శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కొత్తకోట గ్రామానికి వెళ్లి భౌతిక ఖాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాబూరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసురావు, జేసీఎస్ కన్వీనర్ మీసాల శ్రీనివాసరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బూరాడ చిన్నారావు, ఎంపీటీసీ గంట్యాడ సత్యం, వాళ్ల దాలినాయుడు తదితరులు ఉన్నారు.

పరామర్శ..

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలోని ఇబ్రహింబాద్ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పైడి సూర్య నారాయణ ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ శనివారం పరామర్శించారు. మాజీ సర్పంచ్ సీపాన ఎర్రన్నాయుడు ప్రమాదంలో గాయపడ్డారు. ఈయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సనపల నారాయణరావు, కిల్లి రఘురాం, సీపాన విశ్వనాథం ఉన్నారు.

విద్యార్థి కుటుంబానికి..

రణస్థలం: మండలంలోని పాతర్లపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి వనుము కృష్ణంరాజు ఇటీవల పాఠశాల సన్ స్లేడ్ విరిగిపడి మృతి చెందాడు. విద్యార్థి ఇంటికి ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ శనివారం మరోసారి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మహంతి వెంకటప్పలనాయుడు, బెల్లపు అప్పలనాయుడు, రెడ్డి సూరి, గొర్లె రమణ, చుక్క శ్రీరామ్ తదితరులు ఉన్నారు.

పోరాటయోధుడు భగత్ సింగ్


భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న కమిటీ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: స్వాతంత్ర పోరాటంలో అగ్గి బావుటా, బ్రిటీష్ సైన్యాలను ఎదురొడ్డిన ధీశాలి భగత్ సింగ్ అని గాంధీ మందిర కమిటీ వక్తలు పేర్కొన్నారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని గాంధీ మందిరం స్వాతంత్ర సమరయోధులు సంఘ సంస్కర్తల స్మృతివనంలో శనివారం భగత్‌సింగ్ విగ్రహానికి కమిటీ ప్రతినిధులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో విగ్రహ దాతలు నేమాని వేదవతి దేవి శ్యాం ప్రసాద్ కుటుంబం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యచంద్రరావు, డాక్టర్ జామి భీమశంకర్, సురంగమోహన్రావు ,పైడి హరినాథరావు, నిష్ఠల నరసింహమూర్తి, కోంఖ్యాన మురళీధర్, కొంక్యాన వేణుగోపాల్, ఎంఎస్ఎస్ గుప్తా, గుత్తు చిన్నారావు, పెంకి చైతన్యకుమార్, మెట్ట ఆనంత భట్లు, శాస్త్రీ, సువ్వారి రాజారావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): విప్లవ వీరుడు భగత్‌సింగ్ అని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు అన్నారు. నగరంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 117వ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మహేష్, స్టీఫెన్, వసంత కుమార్, కిరణ్ పాల్గొన్నారు.

మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యం

శ్రీకాకుళం అర్బన్: మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు ముందుకు వెళ్తోందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఫాజుల్‌బాగ్‌పేటలోని ఐసీడీఎస్ శ్రీకాకుళం అర్బన్ కేంద్రంలో సీడీపీవో శోభారాణి ఆధ్వర్యంలో పోషణ అభిమాన్ మాసోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు కూడా ఉపాధ్యాయులతో సమానమేనని, చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ అనుపోత్సవం


విశ్వకర్మ విగ్రహాన్ని ఊరేగిస్తున్న కమిటీ సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: చంపాగల్లివీధిలో విరాట్ విశ్వకర్మ భగవాన్ పంచరాత్రి పూజా మహోత్సవంలో భాగంగా శనివారం అనుపు ఉత్సవం ఘనంగా జరిగింది. శ్రీకామాక్షి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ విగ్రహాన్ని ఊరేగించారు.

ఆకట్టుకున్న గీతాలాపన


గీతాలు ఆలపిస్తున్న గాయకులు

శ్రీకాకుళం కల్చరల్: ఘంటసాల, బాలు, జి.ఆనంద్(జి.బి.ఎ.) స్వరమాధురి వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీకాకుళం బాపూజీ కళామందిర్‌లో శనివారం సినీ నేపథ్య గాయకులు పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం (బాలు) వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సినీ గీతాలాపన ఆకట్టుకుంది. ప్రముఖ రంగస్థల నటుడు లోకనాథం రామలింగస్వామిని ఎమ్మెల్యే గొండు శంకర్ సత్కరించారు. కార్యక్రమంలో బందారు చిట్టిబాబు, జి.బి.ఎ. కార్యదర్శి నిక్కు అప్పన్న, రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, వైద్యులు కె.సుధీర్, బలివాడ మల్లేశ్వరరావు, కె.దుర్గా శ్రీనివాస్, సురంగి మోహనరావు, డాక్టర్ కె.అమ్మన్నాయుడు, పి.వైకుంఠరావు, ఎం.వి.కామేశ్వరరావు, కె.ఎల్.ఎన్.మూర్తి, పలువురు కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.

1న లక్ష్మీనరసింహ స్వామికి కిరణస్పర్శ

శ్రీకాకుళం కల్చరల్ : నగరంలోని తుమ్మావీధిలో లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో మూలవిరాట్‌కు సూర్యకిరణాలు తాకనున్నాయని అర్చకులు తిరుమల చంద్రశేఖరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 1 నుంచి 5వ తేదీ వరకు తెల్లవారుజామున 6 గంటల నుంచి 6.45 నిమిషాల మధ్య స్వామిని సూర్య కిరణాలు తాకే అవకాశముందని, భక్తులంతా దర్శించుకోవాలని కోరారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



శ్రీకాకుళం క్రైమ్ : జిల్లాకేంద్రంలోని రిమ్స్ ప్రభుత్వాసుపత్రిలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లు రెండో పట్టణ సీఐ ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మృతుడి వయసు 35 ఏళ్లు ఉండవచ్చని, వివరాలు తెలిసిన వారు 6309990824, 6309990843 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఈఈని కలిసిన వైఎస్సార్ విద్యుత్ ఉద్యోగులు



అరసవల్లి: విద్యుత్ శాఖ డివిజినల్ ఈఈ పైడి యోగేశ్వరరావును వైఎస్సార్ విద్యుత్ ఉద్యోగుల సంఘ రీజనల్ అధ్యక్షుడు వి.శ్రీనివాసరాజు, రీజనల్ సెక్రటరీ ఆర్.శ్రీనివాస్, బ్రాంచ్ సెక్రటరీలు రాజారావు, పి.యర్రయ్య, బ్రాంచ్ ప్రెసిడెంట్ పి.వెంకటరావు, కార్యవర్గ సభ్యులు భరత్, రమణ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఈఈ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావచ్చన్నారు.

రక్తదానం.. ప్రాణదానం



ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో శనివారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కర్తదాన శిబిరం నిర్వహించారు. రిమ్స్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. వర్సిటీ విద్యార్థులు 75 మంది రక్తదానం చేశారు. శిబిరాన్ని వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.ఆర్.రజిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వర్సిటీలో ఎన్ఎస్ఎస్ ప్రజా ప్రయోజనాల కోసం పనిచేస్తోందన్నారు. జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎం.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు


విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందిస్తున్న ట్రిపుల్ ఐటీ అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్:శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్‌జీయూకేటీ) విద్యార్థులు భీమిలిలో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించిన యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన యోగా పోటీల్లో పాల్గొన్నారు. అండర్–18 విభాగంలో ఐదుగురు విద్యార్థులు ప్రశంసాపత్రాలు, పతకాలు సాధించారు. వీరిని శనివారం క్యాంపస్‌లో అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై దృష్టి


ఈవోగా బాధ్యతలు స్వీకరించిన భద్రాజీ

అరసవల్లి: అద్భుత ఆరోగ్య క్షేత్రమైన అరసవల్లి సూర్యనారాయణ స్వామిని లక్షలాది మంది భక్తులు దర్శించుకునేందుకు వస్తుంటారని, క్షుల మనోభావాలు దెబ్బతినకుండా వారికి మెరుగైన సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఈవో వై.భద్రాజీ స్పష్టం చేశారు. నూతన కార్యనిర్వహణాధికారిగా శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిల్లాలో సహాయ కమిషనర్‌గా పనిచేసినప్పటికి ఇప్పటికి ఆలయం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. ప్రజాప్రతినిధుల సూచనల మేరకు ఆలయ మాస్టర్ ప్లాన్ అమలుతో పాటు మరిన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు చేపడతానని ప్రకటించారు. అరసవల్లి ఆలయానికి అసిస్టెంట్ కమిషనర్‌గానూ, ఇప్పుడు డిప్యూటీ కమిషనర్‌గా పనిచేసే అదృష్టం దక్కడం ఆనందంగా ఉందన్నారు. అంతకుముందు స్వామివారిని భద్రాజీ దర్శించుకున్నారు. కార్యక్రమంలో ప్రధానార్చకులు ఇప్పిలి శంకర శర్మ, జిల్లా దేవదాయ శాఖాధికారి ప్రసాద్‌పట్నాయక్, వివిధ ఆలయాల ఈవోలు గురునాధరావు, శ్యామలరావు, రిటైర్డ్ ఈవో కె.వి.రమణమూర్తి తదితరులు పాల్గొనారు. కాగా, ఆలయ కొత్త సూపరింటెండెంట్ ఎస్.కనకరాజు, సీనియర్ అసిస్టెంట్లు ఎ.శోభనాద్రచార్యులు, అట్టాడ శ్రీనివాసరావులు కూడా శనివారమే బాధ్యతలు స్వీకరించారు.

జీవితం ఎంతో విలువైనది


స్వచ్ఛ సంకల్పం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి, పోలీస్ అధికారులు, మేనేజ్‌మెంట్ సభ్యులు

ఎచ్చెర్ల క్యాంపస్: జీవితం విలువైనదని, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి అన్నారు. ఎచ్చెర్లలోని శ్రీవెంకటేశ్వర కళాశాలలో శనివారం స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల వినియోగం వల్ల నష్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార పోస్టర్‌ను విడుదల చేశారు. మాదక ద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం వల్ల నష్టాలను వీడియా పవర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జిల్లా లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. డ్రగ్స్ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. ప్రతి విద్యా సంస్థ డ్రగ్స్ ఫ్రీ సంస్థగా ఉండాలన్నారు. యాంటీ డ్రగ్స్ కమిటీలు పోలీస్ శాఖకు సమాచారం ఇస్తే గోప్యంగా విచారించి ప్రక్షాళన చేస్తామన్నారు. కళాశాల మేనేజ్‌మెంట్ సభ్యులు డాక్టర్ బుడుమూరు శ్రీరామ్మూర్తి, ఇప్పలి కిశోర్, బెండి రఘుకార్తీక్, అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ వివేకానంద, సీఐలు ఇమ్మాన్యుయేల్‌రాజు, అవతారం, పైడపునాయుడు, స్వామినాయుడు, ఎస్ఐలు వి.సందీప్‌కుమార్, ఎస్.చిరంజీవి, మధుసూదనరావు, లక్ష్మి పాల్గొన్నారు.

అట్రాసిటీ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

శ్రీకాకుళం పాతబస్టాండ్:


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో పౌర హక్కుల పరిరక్షణ, అత్యాచార నిరోధక చట్టంపై నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డితో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ స్థాయిల్లో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. కమిటీలోని ఎనిమిది మంది నూతన సభ్యుల నియామకానికి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని, అందులో నలుగురు ఎస్సీ, ఒక ఎస్టీ, ఇద్దరేసి చొప్పున బీసీ, ఓసీలు ఉండేలా చూడాలని, రానున్న మూడు నెలల్లో నిర్వహించే ఈ సమావేశానికి నూతన కమిటీ ఉండాలని స్పష్టం చేశారు. ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది ఇప్పటి వరకూ నమోదైన అట్రాసిటీ కేసుల వివరాలను గురించి వెల్లడించారు. పలు కేసుల ప్రగతిని, ప్రస్తుత స్థితిని గురించి చెప్పారు. సమావేశంలో ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, వెనుకబడిన వర్గాలపై దాడులు, భూ కబ్జాలు, వారికి సంబంధించిన సమస్యలపై చర్యలు తీసుకునే విధంగా చూడాలని కలెక్టర్, ఎస్పీని కోరారు. నరసన్నపేట, శ్రీకాకుళం శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, గొండు శంకర్‌లు మాట్లాడుతూ తమ తమ నియోజకవర్గ పరిధిలో భూ దందాలతో నష్టపోయిన వారిని ఆదుకోవాలని కోరారు. సమావేశంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, సీతంపేట ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు, ఏఎస్పీ శ్రీనివాసరావు, పలాస ఆర్డీవో భరత్ నాయక్, డీఎస్పీ సీహెచ్ వివేకానంద, సోషల్ వెల్ఫేర్ డీడీ విశ్వ మోహన్ రెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ గెడ్డమ్మ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు: సీఐ

శ్రీకాకుళం క్రైమ్ : మైనర్లకు వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వరాదని ట్రాఫిక్ సీఐ వి.నాగరాజు అన్నారు. ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ట్రాఫిక్ స్టేషన్‌లో మైనర్లకు, తల్లిదండ్రులకు శనివారం అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎస్ఐలు, హెచ్‌సీలు, పీసీలు, సీసీ వాసు పాల్గొన్నారు.

అభ్యుదయ కవి జాషువా


జాషువా విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

శ్రీకాకుళం కల్చరల్: నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి వేడుకలు శనివారం పొన్నాడ వంతెన వద్ద గల మహాత్మా జ్యోతీరావు పూలే పార్కులో నిర్వహించారు. జాషువా విగ్రహానికి దళిత సంఘాల జేఏసీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కె.రామ్‌గోపాల్, డాక్టర్ కంఠ వేణు, తైక్వాండో శ్రీను, సింకు రమణ, ఆరికబారిక రాజు, నేతల అప్పారావు, పురుషోత్తం రాంబాబు, అబ్బాస్, పెయ్యల చంటి, తదితరులు పాల్గొన్నారు.

– శ్రీకాకుళం కల్చరల్: సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో యూటీఎఫ్ కార్యాలయంలో శనివారం గుర్రం జాషువా జయంతి సభ ఏర్పాటు చేశారు. సాహితీ స్రవంతి అధ్యక్షులు కేతవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం అధ్యక్షుడు వి.జి.కె.మూర్తి, రిటైర్డ్ డిప్యూటీ డీఈవో కొత్తకోట అప్పారావు, తెలుగు అధ్యాపకులు బాడాన శ్యామలరావు, కవయిత్రి తంగి ఎర్రమ్మ, పి.సుధాకర్, నెట్టిమి రమణారావు, అల్లాడ లక్ష్మి, డి.రామకృష్ణ, పొందూరు అప్పారావు, డి.సుధామణి పాల్గొన్నారు.